క్లుప్తంగా

చినంచలలో పశువైద్య శిబిరం



పశువుకు టీకా వేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: చినంచల గ్రామంలో సర్పంచ్ కంచరాన సుజాత ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సుమారు వంద జీవాలకు వ్యాక్సినేషన్‌ను వైద్య సిబ్బంది చేపట్టారు. కార్యక్రమంలో పంచాయతీ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కంచరాన భాస్కరరావు, కోఆప్షన్ సభ్యులు పొట్నూరు జోగారావు, మాజీ సర్పంచ్ దేవానందం, పశువైద్య సిబ్బంది దువ్వాడ రామారావు, రేవతి పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి వారోత్సవాలు



విద్యార్థులకు పెద్ద బాలశిక్షను అందజేస్తున్న దృశ్యం

కంచిలి: బూరగాం గ్రామంలో విప్లవజ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వారోత్సవాలను శుక్రవారం రాత్రి బొట్ట శ్రీరాములు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవిత చరిత్రను వక్తలు వివరించారు. ఈ సందర్భంగా పదో తరగతిలో అత్యధికంగా మార్కులు సాధించిన బద్రి అనురాధ, కప్ప త్రిషలకు విద్యావేత్త, దివంగత కొర్రాయి దీర్ఘారావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబీకులు పెద్ద బాలశిక్ష పుస్తకాలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు మద్దు వెంకటరావు, మద్దు సర్వేశ్వరరావు, కప్ప గోపీనాథ్, మద్దు తిరుపతిరావు పాల్గొన్నారు.

బీజామృతం తయారీపై అవగాహన



బీజామృతం తయారు చేస్తున్న రైతులు

కంచిలి: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో తక్కువ ఖర్చుతో తయారు చేసిన బీజామృతంతో పంటలకు చక్కని ప్రయోజనాలు చేకూరుతాయని ఐసీఆర్‌పీ చిట్టిబాబు అన్నారు. కుత్తుం గ్రామలో వరి విత్తనాల శుద్ధి కోసం 50 లీటర్ల బీజామృతాన్ని రైతులతో శనివారం తయారు చేయించారు. ఈ సందర్భంగా బీజామృతం తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు కామేష్, త్రినాథ్, జయరాం, ప్రకృతి వ్యవసాయం రైతు క్రిష్ణవేణి పాల్గొన్నారు.

ఫీజుల వివరాలు నోటీసు బోర్డులో పెట్టాలి



మాట్లాడుతున్న విద్యార్థి సంఘ నాయకులు

కాశీబుగ్గ: కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల వివరాలను నోటీసు బోర్డ్‌లో ఉంచాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వినోద్ కోరారు. పలాసలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ విద్యా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. అలాగే పాఠశాలలో ఎటువంటి పుస్తకాలు, యూనిఫాం విక్రయించరాదనే నిబంధన ఉన్నప్పటికీ అమలు కావడం లేదన్నారు. విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. సంఘ ప్రతినిధులు రవి, విజయ్, జీవన్ పాల్గొన్నారు.

జీడి పరిశ్రమలు తెరిపించాలని మంత్రికి వినతి



మంత్రి అప్పలరాజుకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికసంఘ నాయకులు

కాశీబుగ్గ: మూతబడిన జీడి పరిశ్రమలను తక్షణమే తెరిపించేందుకు కృషి చేయాలని కార్మిక సంఘ నాయకులు కోరారు. ఈ మేరకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుని శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ సబ్సిడీతో, సౌకర్యాలతో నడుపుతున్న పరిశ్రమలను లాభాలు లేవనే కారణంతో సంబంధిత యజమానులు మూసివేయడం దారుణమన్నారు. పరిశ్రమల మూసివేతతో కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. మంత్రిని కలిసిన వారిలో కాష్యు లేబర్ అసోసియేషన్ అధ్యక్షులు అంబటి ఆనందరావు, నాయకులు శిస్టు గోపి, గజ్జి బాలయ్య, పల్లేటి రాజారావు, కొవిరి దేవరాజు, బమ్మిడి సుధాకర్, రాజాం రామారావు ఉన్నారు.

సంక్షేమ సారథికి ఘనంగా నివాళి

సంక్షేమ పథకాల సృష్టికర్త..ఆరోగ్య ప్రదాత.. విద్య..ఉపాధి.. వ్యవసాయ..నీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జన్మదినోత్సవాన్ని శనివారం ఊరూరా ఆయన అభిమానులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మహానేత విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి మదినిండా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. పేదలు, రోగులకు పండ్లు పంచిపెట్టారు. కేక్‌లు కట్ చేశారు. కాశీబుగ్గలో మంత్రి సీదిరి అప్పలరాజు, సోంపేటలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, కవిటిలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, టెక్కలిలో పార్టీ సమన్వయకర్త దువ్వాడ వాణి తదితరులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మందస: రట్టిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ దానయ్య, నాయకులు



కాశీబుగ్గ: మహానేత విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు, పట్టణ నాయకులు



సోంపేట: వైఎస్సార్ విగ్రహానికి తిలకం దిద్దుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



ఇచ్ఛాపురం: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు



కాశీబుగ్గ: పలాస ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, నాయకులు



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు



కవిటి:కవిటిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా



సంతబొమ్మాళి: ఉమిలాడలో రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు తదితరులు



టెక్కలి జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి



టెక్కలిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



వజ్రపుకొత్తూరు: అమలపాడులో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దున్న రత్నం తదితరులు



కోటబొమ్మాళి మండలపరిషత్ కార్యాలయం ఆవరణలోని రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద జోహార్లు అర్పిస్తున్న నాయకులు



కంచిలి: మండపల్లిలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



పలాస: అల్లుకోలలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏడీఏ మధు, ఏఈ పోలారావు తదితరులు



టెక్కలి: లింగాలవలస ఆర్‌బీకే వద్ద వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ రాఘవరావు తదితరులు



నందిగాం: మర్లపాడులో రాజన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ తదితరులు

స్థానికులకు ఉపాధి కల్పించాలి

- సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

టెక్కలి:

స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలను ఏర్పాటు చేయాలని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని రావివలసలో స్టోన్‌ప్లస్ గ్రానైట్ కంపెనీ శనివారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమలను ఏర్పాటు చేసిన యాజమాన్యాలు స్థానికులకు ఉపాధి కల్పించాలన్నారు. రావివలస గ్రామానికి రహదారి మరమ్మతులు చేయాలన్నారు. గ్రామంలోని ఎండల మల్లికార్జునస్వామి దేవస్థానంలో శుద్ధజల ప్లాంట్ ఏర్పాటు చేసే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. వీటితో పాటు పర్యావరణానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రీన్‌బెల్ట్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజాభిప్రాయసేకరణలో కాలుష్య నియంత్రణ మండలి శాఖా ఏఈ పద్మావతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

డాక్టర్ తెప్పలకు సత్కారం



కృష్ణమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: సేవా కార్యక్రమాల ద్వారా గుర్తింపు పొందిన పలాసకు చెందిన డాక్టర్ తెప్పల కృష్ణమూర్తిని ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ఏజీకే స్వచ్ఛంద సేవా సంస్థ సత్కరించింది. విజయవాడలోని కస్తూరి గార్డెన్స్ కన్వెన్షన్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో జ్ఞాపిక అందజేసి సత్కరించి గౌరవించింది. రచయితగా, నటుడుగా, లయన్స్ సభ్యునిగా, సమాజ సేవకుడుగా, అగ్నికుల క్షత్రియ సేవా సంస్థ నిర్వాహకుడుగా కృష్ణమూర్తి చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆయన్ని సత్కరించినట్టు నిర్వాహకులు తెలిపారు.

పలు గ్రామాల్లో జగనన్న సురక్ష సర్వే



అక్కవరంలో సర్వే చేస్తున్న దృశ్యం

టెక్కలి: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో సంక్షేమం అందుతుందని బొప్పాయిపురం సర్పంచ్ జి.మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం పంచాయతీ పరిధిలో పలు గ్రామాల్లో ఇంటింటా సర్వే నిర్వహించారు. సంక్షేమ పథకాలు, వివిధ రకాల ధ్రువ పత్రాలు అవసరమైన వారి వివరాలను సేకరించారు. ఈయనతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు పి.అప్పలనాయుడు, అధికారులు పాల్గొన్నారు.

దార్శనికుడు సీఎం జగన్

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- పలాస, సోంపేట, టెక్కలిలో ఆక్వా, అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లు ప్రారంభం

పలాస: రైతు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశానికి దారి చూపిన గొప్ప దార్శనికుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ ఆక్వా, అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను ఆయన శనివారం ప్రారంభించారు. వ్యవసాయ శాఖ జేడీ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. వై.ఎస్.రాజశేఖరరెడ్డికి ముందు ఒక ముఖ్యమంత్రి ఉండేవారని, అతను వ్యవసాయం దండగని హేళన చేసేవారన్నారు. రాజశేఖరరెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో రైతుల కష్టాలు తెలుసుకుని.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రైతులకు ఉచిత విద్యుత్ ఫైల్‌పై తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. జలయజ్ఞం తీసుకొచ్చి ప్రతి ఎకరాలకు సాగునీరు అందించి వ్యవసాయం దండగ కాదని.. పండగని నిరూపించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్‌కే దక్కిందన్నారు. అందుకే ఆయన జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. రైతు సంక్షేమం కోసం వైఎస్సార్ ఒక అడుగు ముందుకు వేస్తే అతని కుమారుడు.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వందడుగులు ముందుకేసి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. విత్తనం నుంచి విక్రయం దాకా అన్ని దశల్లోను రైతును ఆదుకున్న నాయకుడు జగనన్నని కొనియాడారు. గతంలో పీఏసీఎస్‌ల ద్వారా విత్తనాలు ఇచ్చేవారని.. అక్కడ రోజంతా క్యూలో నిలబడి విత్తనాలు కోసం కొట్టుకోవడం, పోలీసులతో లాఠీ దెబ్బలు తినేవారన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు లభిస్తున్నాయని చెప్పారు. గతంలో రైతులు ఏది..ఎంత సాగు చేసేవారో తెలిసేది కాదని, ఇప్పుడు ఈ-క్రాప్, జియో ట్యాగింగ్ ద్వారా అంతా తెలుస్తుందన్నారు. రైతులకు పెట్టుబడి కింద ఏడాదికి రూ.12,500 ప్రభుత్వం అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో ఆక్వా కల్చర్ జేడీ శ్రీనివాసులు, పలాస, మందస, వజ్రపుకొత్తూరు ఎంపీపీలు ఉంగ ప్రవీణ, డొక్కర దానయ్య, ఉప్పరపల్లి నీలవేణి, జెడ్పీటీసీ సభ్యుడు మచ్చ రత్నాలు, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టి, ఏఎంసీ చైర్మన్ పి.వి.సతీష్ పాల్గొన్నారు.



సోంపేట: అగ్రి ల్యాబ్ ప్రారంభంలో జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు, సమన్వయకర్త సాయిరాజ్

రైతు సంక్షేమానికే ప్రాధాన్యం: జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

సోంపేట: రైతు సంక్షేమానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి సమీకృత వ్యవసాయ ప్రయోగశాలను సోంపేటలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రైతులు నకిలీ విత్తనాలు, ఎరువులు బారినపడి మోసపోకుండా చర్యలు తీసుకోవడానికి ఈ ప్రయోగశాలలు దోహదపడతాయన్నారు. జిల్లాలో ఒకేరోజున నాలుగు ప్రయోగశాలలు ప్రారంభించడం రైతుల అదృష్టమన్నారు. మత్స్య, వ్యవసాయ, పాడి రైతుల ఉపయోగం కోసం ఏర్పాటు చేసిన వీటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు సంక్షేమం కోసం శ్రమిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, నియోజకవర్గ సమన్వయకర్త సాయిరాజ్ మాట్లాడుతూ.. వ్యవసాయ సిబ్బంది, అధికారులు రైతులకు ప్రయోగశాల పనితీరు, ఉపయోగాలపై అవగాహన కల్పించాలన్నారు. సోంపేట, కంచిలి ఎంపీపీలు నిమ్మన దాస్, పైల దేవదాస్‌రెడ్డి, సోంపేట, కంచిలి జెడ్పీటీసీ సభ్యులు తడక యశోద, ఇప్పిలి లోలాక్షి, నాయకులు ఇప్పిలి క్రిష్ణారావు, బతకల మోహనరావు, కర్రి కామేశ్వరరావు, తడక జోగారావు, నగిరి ప్రభావతి, పిన్నింటి తిలక్, దువ్వు కృష్ణారెడ్డి, బట్టి మాధవరావు, వెదుళ్ల మాధవరావు, వ్యవసాయ శాఖ ఏడీ కె.జగన్మోహనరావు, సోంపేట, ఇచ్ఛాపురం వ్యవసాయాధికారులు బి.నర్సింహమూర్తి, పి.శ్రీదేవి పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని సరిచేసిన సీఎం జగన్

టెక్కలి: చంద్రబాబు పాలనలో దారి తప్పిన వ్యవసాయ రంగాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరిచేశారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలిలో నూతనంగా నిర్మాణం చేసిన అగ్రి అండ్ ఆక్వా టెస్టింగ్ ల్యాబ్‌ను వారు ప్రారంభించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ దువ్వాడ మాట్లాడుతూ.. ఒకప్పుడు రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు కారణాలను తెలుసుకునేందుకు కేంద్ర బృందాలు పర్యటించేవని.. ఇప్పుడు విప్లవాత్మకమైన రైతు సంక్షేమాన్ని తెలుసుకోవడానికి ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల బృందాలు వస్తున్నారని పేర్కొన్నారు.

రైతు ముంగిటకే సేవలు అందజేయడానికి ఆర్‌బీకేల వ్యవస్థకు రూపకల్పన చేసి సీఎస్ జగన్ చరిత్ర సృష్టించగా.. ఇప్పుడు అగ్రి అండ్ ఆక్వా టెస్టింగ్ ల్యాబ్‌లతో మరో విప్లవాత్మకమైన రైతు సంక్షేమానికి శ్రీకారం చుట్టారన్నారు. కేంద్రమాజీ మంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ.. రైతులను ఆదుకోవడంలో సీఎం వైఎస్ జగన్ అగ్రస్థానంలో ఉన్నారని గుర్తు చేశారు. తండ్రికి తగ్గ తనయుడిగా, రైతు బాంధవుడిగా రైతు సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తున్నారన్నారు. రైతుల కోసం చేస్తున్న మంచిని ప్రతిగ్రామంలో వివరించాలన్నారు. సమన్వయకర్త దువ్వాడ వాణి మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో కరువు కాటకాలతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడేవారని గుర్తు చేశారు. ఎంతోమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకునేవారన్నారు. వ్యవసాయం దండగ అని రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు.

కార్యక్రమంలో సర్పంచ్ గొండేల సుజాత, పశు సంవర్థక శాఖా జేడీ ఎం.కిశోర్, ఆత్మ పీడీ కె.కృష్ణారావు, సంతబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యుడు పి.వసంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్‌పర్సన్‌లు పి.జనకమోహన్‌రావు, బి.మురళి, కె.గోవింద్, వ్యవసాయ సలహా మండలి సభ్యులు కె.రామరాజు, పి.వైకుంఠరావు, వ్యవసాయ శాఖా ఏడీ బి.వి.తిరుమలరావు, ఆర్.అప్పారావు, పశు సంవర్థకశాఖ డీడీ జయరాజ్, బగాది ఢిల్లేశ్వరరావు, అభ్యుదయ రైతు కోత మధు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



టెక్కలి: ప్రయోగశాలను ప్రారంభిస్తున్న దువ్వాడ శ్రీనివాస్, కిల్లి కృపారాణి, దువ్వాడ వాణి తదితరులు



పలాస: మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు